## ఇది స్తవం కాదు - వాస్తవం

### సహజకవి డా॥ మల్లెమాల (Dr. M.S. Reddy)

#### ఇది స్తవం కాదు. వాస్తవం

ఇప్పడు మీ చేతిలో వున్నది కావ్యమూ కాదు. కవితా సంకలనమూ కాదు. మరింకేమిటి? అసాధారణమైన కృషితో, అనన్య సామాన్యమైన శేముషితో తనకు తానే గురువుగా, తనకు తానే మార్గదర్శకుడుగా తనను తాను తీర్చి దిద్దుకొన్న ఒక మహోన్నత వ్యక్తి జీవిత దర్పణం. ఈ అద్దంలో అగుపించే దృశ్యాలు మనల్ని ఆశ్చర్య చకితుల్ని చేస్తాయి. ఆయన పల్లెలో వున్నా, పట్టణంలో వున్నా మనసు ప్రపంచాన్ని అన్వేషిస్తూ వుంటుంది. సంకల్ప బలం, సాహసం వుంటే సాధించ లేనిదేమీ వుండదన్నది ఆయన విశ్వాసం. వారు రచించిన ప్రతి పుస్తకం జీవిత పరమార్థానికి కరదీపికగా భాసిల్లుతుంది. ప్రస్తుతం వారి కీర్తి పతాక దేశ విదేశాలలో సగర్వంగా రెపరెపలాడుతూ వుంది.

వారు పూర్తి చేసిన ప్రాజెక్టులు భారతీయుల నైపుణ్యానికి సజీవ సంకేతాలు. ఇన్ని ఘనతలు ఒకే వ్యక్తిని వరించడం చాలా. అరుదైన విషయం. ఆ అరుదైన గౌరవం దక్కించుకొన్న వ్యక్తి పేరు కేకలతూరి క్రిష్ణయ్య. వారు కనుచూపుకందని దృశ్యాలనెన్నిటిలో మన కళ్ళ ముందు సాక్షాత్కరింపజేస్తారు. ఇది స్తవం కాదు. వాస్తవం.

### జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, పద్మభూషణ్, డా॥ సి. నారాయణ రెడ్డి

కేకలతూరి క్రిష్ణయ్య గారు రచించిన జీవన వైవిధ్యం, సృష్టి - జన జీవన దర్పణం, పిల్లల పెంపకం - పెద్దల బాధ్యత అను మూడు తెలుగు గ్రంథాలను, ఎ గైడ్ టు సర్వే అండ్ యు.హెచ్.టి. ట్రాన్సుమిషన్ లైను కనస్ట్రక్షన్, ఆర్ట్ ఆఫ్ బ్రింగింగప్ చిల్డ్రన్స్ - రెస్పాన్స్‌బిలిటీస్ ఆఫ్ ఎల్డర్స్ ఆంగ్ల గ్రంథాలు ఆవిష్కరించిన తరువాత ఈ విధంగా అన్నారు.

వయస్సు పండిన క్రిష్ణయ్య విజ్ఞానంలో పండిపోయారని, 75 సంవత్సరాల ప్రాయంలోనూ రచనా వ్యాసాంగం చేయటం విశేషమన్నారు. రచయిత బహుముఖ ప్రజ్ఞ ఈ గ్రంథాలలో కనిపిస్తుందని అభినందించారు. క్రిష్ణయ్య గారు ఏ అంశాన్ని తీసుకొని వ్రాసినా, ఆ అంశంపై లోతుగా పరిశోధించి, పరిశీలించి చక్కగా విశ్లేషిస్తూ రచనలు చేస్తున్నారని పేర్కొన్నారు. మరియు రచయిత ప్రకృతిలోని అంద చందాలు, పచ్చదనం, జీవరాసుల భద్రత గురించి సృష్టిలోని జనజీవనం రోజు రోజుకూ ఏ విధంగా పరిణామాలు చెందుతున్నాయో కళ్లకు కట్టినట్లుగా తన రచనలలో అనేక వాస్తవాలను ఆవిష్కరించారని అన్నారు. పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల బాధ్యత చాలా ఉందని, పిల్లల్ని విజ్ఞాన వంతుల్ని చేసే విధంగా తల్లిదండ్రులు తీర్చి దిద్దాలని, అందుకు చాలా కృషి చేయవలసిన అవసరం ఉందని రచయిత వివరించారు అన్నారు.

## కేకలతూరి క్రిష్ణయ్య గారి అన్ని రచనల గురించి. . .

## దేశ విదేశీ యాత్ర విశేషాలు

**జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, డా॥ సి. నారాయణ రెడ్డి** **అభిప్రాయం**

విదేశీ సంస్కృతి పరిచయం చేసిన కేకలతూరి అభినందనీయుడు. జీవితానుభవాలు, పర్యటానానుభవాలను పుస్తకరూపంలో తీసుకువచ్చి పాఠకులకు ఆయా దేశాల సంస్కృతి, సంప్రదాయాలను అందించిన రచయిత కేకల తూరి క్రిష్ణయ్య అభినందనీయుడు. వివిధ దేశాలకు సంబంధించిన విషయాలతో పాటుగా స్వదేశానికి సంబంధించిన అనేక విషయాలు దేశ విదేశీ యాత్రా విశేషాలు పుస్తకంలో రచయిత చాలా సమగ్ర సమాచారం అందించారు.

**ఈనాడు (డైలీ)** **చదివితే చూచినట్టే**

కేకలతూరి క్రిష్టయ్య. వివిధ పర్యాటక ప్రాంతాలు, అక్కడి సౌకర్యాలు, చరిత్ర విశేషాలు మొదలైన అమూల్య సమాచారాన్ని స్పృశిస్తూ తన దేశ, విదేశీ యాత్రల అనుభవాలను పుస్తకంగా తీసుకొచ్చారాయన.

**వార్త దినపత్రిక** **లోక సంచారి**

వృత్తి రీత్యా, ప్రవృత్తి రీత్యా దేశాలు తిరిగే కేకలతూరి క్రిష్టయ్య తమ విదేశీ పర్యటనలను పూర్తి వివరాలతో, చారిత్రక సమాచారాన్ని కూడా జోడించి ఇవ్వడం విశేషం. దీనివల్ల పాఠకులకు ఆయా ప్రాంతాల గొప్పదనాన్ని చారిత్రక నేపథ్యాన్ని కూడా తెలుసుకునే అవకాశం కలుగుతుంది.

వీరు యూరప్ దేశాలు, దుబాయి, సింగపూరు, మలేషియా, శ్రీలంక, తమిళనాడు, కేరళ పుణ్యక్షేత్రాలు, ఇతర ప్రదేశాల ఫోటోలతో సహా మంచి పుస్తంగా తీర్చిదిద్దండంలో రచయిత కృషి ఉపయుక్తం.

**నవ్య (బుక్ చాట్) వారపత్రిక** — **యాత్రికులకు ఉపయుక్తం**

‘దేశ విదేశీ యాత్రా విశేషాలు’ పేరుతో కేకలతూరి క్రిష్ణయ్య వ్రాసిన పుస్తకంలో ప్యారిస్, హాలెండ్, అమ్‌స్టర్ డామ్, బ్రెసెల్స్, హేగ్, వెన్నిస్, దుబాయ్, మలేషియా, సింగపూర్, శ్రీలంక, నేపాల్, రోమ్‌లలోని వివిధ ప్రాంతాల విశేషాలతో పాటూ మన దేశంలోని వివిధ యాత్రా విశేషాలు, ఆయా ప్రదేశాలతో పాటూ చక్కని ఛాయా చిత్రాలు బాగున్నాయి.

**ఈనాడు (డైలీ)** — **చదివితే చూచినట్టే**

కేకలతూరి క్రిష్టయ్య. వివిధ పర్యాటక ప్రాంతాలు, అక్కడి సౌకర్యాలు, చరిత్ర విశేషాలు మొదలైన అమూల్య సమాచారాన్ని స్పృశిస్తూ తన దేశ, విదేశీ యాత్రల అనుభవాలను పుస్తకంగా తీసుకొచ్చారాయన.

**వార్త దినపత్రిక** — **లోక సంచారి**

వృత్తి రీత్యా, ప్రవృత్తి రీత్యా దేశాలు తిరిగే కేకలతూరి క్రిష్టయ్య తమ విదేశీ పర్యటనలను పూర్తి వివరాలతో, చారిత్రక సమాచారాన్ని కూడా జోడించి ఇవ్వడం విశేషం. దీనివల్ల పాఠకులకు ఆయా ప్రాంతాల గొప్పదనాన్ని చారిత్రక నేపథ్యాన్ని కూడా తెలుసుకునే అవకాశం కలుగుతుంది.

వీరు యూరప్ దేశాలు, దుబాయి, సింగపూరు, మలేషియా, శ్రీలంక, తమిళనాడు, కేరళ పుణ్యక్షేత్రాలు, ఇతర ప్రదేశాల ఫోటోలతో సహా మంచి పుస్తంగా తీర్చిదిద్దండంలో రచయిత కృషి ఉపయుక్తం.

**నవ్య (బుక్ చాట్) వారపత్రిక** — **యాత్రికులకు ఉపయుక్తం**

‘దేశ విదేశీ యాత్రా విశేషాలు’ పేరుతో కేకలతూరి క్రిష్ణయ్య వ్రాసిన పుస్తకంలో ప్యారిస్, హాలెండ్, అమ్‌స్టర్ డామ్, బ్రెసెల్స్, హేగ్, వెన్నిస్, దుబాయ్, మలేషియా, సింగపూర్, శ్రీలంక, నేపాల్, రోమ్‌లలోని వివిధ ప్రాంతాల విశేషాలతో పాటూ మన దేశంలోని వివిధ యాత్రా విశేషాలు, ఆయా ప్రదేశాలతో పాటూ చక్కని ఛాయా చిత్రాలు బాగున్నాయి.

ఆంధ్రజ్యోతి (డైలీ) ఓ యాత్రికుని అనుభవాల దొంతర

ఇది కేకలతూరి క్రిష్టయ్య అనే ఓ ఇంజనీరు యాత్రానుభవం, ఇంజినీరింగ్ చదవక పోయినా కేవలం అనుభవపూర్వకంగా ఇంజనీరు స్థాయికి ఎదిగిన క్రిష్ణయ్యకు వృత్తిలో భాగంగా అనేక దేశాలు తిరిగే అవకాశం లభించింది. ఈ అవకాశాన్ని ఆయన చక్కగ వినియోగించు కున్నారు. రష్యా, ఇటలీ, యు.కె., జర్మనీ, ఫిన్‌లాండ్, దుబాయ్, నేపాల్ దేశాల్లో పర్యటించిన క్రిష్ణయ్య తన అనుభవంలోకి వచ్చిన చిన్న చిన్న విషయా లను సైతం 'దేశ విదేశీ యాత్రా విశేషాలు' పుస్తకం ద్వారా పాఠకులకు చెప్పే ప్రయత్నం చేశారు. వస్తువులపై ఉండే బార్‌కోడ్ నుంచి డచ్, జర్మనీ, ఇటలీ, ఇంగ్లీషు భాషల్లో ఆయా పదాలను ఏ విధంగా రాస్తారనే సూక్ష్మ విషయాలను సైతం ఇందులో ప్రస్తావించారు. ఇంజనీర్ కావడంతో ఎత్తయిన పెట్రోనాస్ టవర్స్ నిర్మాణం, ఎక్కువ వేగంతో ప్రయాణించే మాగ్లెవ్ రైళ్ల నిర్మాణం గురించిన సాంకేతిక వివరాలను కూడా అందిం చారు. మన దేశంలోని కన్యాకుమారి, రామే శ్వరం, మధురై, ఎర్నాకుళం, ద్వాదశ జ్యోతి ర్లింగాలు... ఇలా ఒకటేమిటి 50కి పైగా సందర్శన స్థలాల గురించి సచిత్రంగా వివరిం చారు. ట్రావెలాగ్ కాబట్టి ఆయా దేశాల గురించిన విశేషాలు పాఠకుల్లో ఆసక్తిని కలిగిస్తాయి.